# స్వ స్థా న ం

ఆకాశం పురివిప్పిన నెమలిలా వుంది. సెంట్రల్ జైలు గేటు బైటకొచ్చి సెంట్రీకి సెల్యూట్ చేసి ఒకసారి వళ్ళు విరుచుకున్నాడు కనకయ్య. రోడ్డుమీదకొచ్చి నాలుగు వేపుల కలియచూశాడు. ఒకసారి తలాడించి ఊళ్ళోకి నడక సాగించాడు.

కటకటాలనుండి బైటికొచ్చిన కనకయ్యను లోకం కన్నెత్తయినా చూడలేదు. అతను ఏమైనా మహానాయకుడు గనుకనా స్వాగత మర్యాదలతో సత్కరించ బడేటందుకు!

మూడుసోల్లు బియ్యపన్నం సునాయాసంగా తినగలిగే కనకయ్య పదేళ్ళ జైలుజీవితంలో చిక్కి శల్యమయ్యాడు.

ఊళ్ళో కొచ్చాడు.

పూలబజారు దాటి సరాసరి కాశిం బీడికొట్టు దగ్గరకు వచ్చాడు. బీడి దమ్ముకోసం జిహ్వ ఆరాటపడుతోంది.

కట్ట బెంగుళూరు బీడీలు డబాయించి తీసుకున్నాడు. డబ్బు లడిగేడు ఖాశిం.

ఇవ్వాళనుంచి మళ్ళీ పద్దు మొదలు!

"హారే హేమ్టిూవయ్యా నీకీపద్దు హెక్కడిది!"-అనేసి కనకయ్యను నఖశిఖ పర్యంతం పరీక్షగా చూశాడు.

పెగిరిన గడ్డం, పీక్కుపోయినకళ్ళు, చింపిరితల, చినిగిన గుడ్డలతో వున్నాడు కనకయ్య.

కొట్టుముందు వ్రేలాడుతున్న గెలనుండి అరటిపండు తుంచుతూ "నన్ను గుర్తుపట్టలేదా ఖాశిం" అన్నాడు.

లేదన్నట్టు తల అడ్డంగా ఆడించేడు ఖాశిం.

"అవున్లే భాయ్! నేను ప్రాణాలతో యెట్లా బ్రతికి బైట పడ్డాననేగదూ నీ సందేహం......"

గుర్తు పట్టగలిగిన వాశల్లే ఖాశిం పెద్దగా నవ్వుతూ "హారె...నువ్వటాయ్ కనకయ్యా!...బతికీ వుండావ్? అంత్తా నుప్ సచ్చావని చెప్పుకున్నార్" అన్నాడు కళ్ళు ఇంతింతవి చేసి.

ప్రక్కనేవున్న చెక్కబల్లమీద చతికిలబడుతూ, "చచ్చిపోయినా బావుండేది" అన్నాడు నీరసంగ.

బీడీదమ్ము లాగుతున్న కనకయ్య మస్తిష్కంలో ఏదో ఆలోచన మెరుపులా మెరిసింది.

కూర్చున్న వాడల్లా లేచి నడక సాగించాడు.

ఇదివరలో తను పనిచేసి శనక్కాయల ఫ్యాక్టరీ ముందుకొచ్చి పేవ్‌మెంటుమీద నిల్చున్నాడు.

ఫ్యాక్టరీ సైరన్ కూసింది.

గుంపులు గుంపులుగా పనివాళ్ళు బయటకొస్తున్నారు. కనకయ్య కళ్ళు ఆత్రంగా యెవరికోసమో వెదుకుతున్నాయి. కావలసిన వ్యక్తి కనిపించకపోయేసరికి ఒకరిద్దరి నడిగి చూచాడు. వారికి తెలీదని చెప్పడంతో నిరుత్సాహపడ్డాడు.

అంతా వెళ్ళిపోయారు.

గూర్ఖావాడు గేటు తలుపు మూశాడు.

ఆకాశం రక్తవర్ణం దాల్చింది...

పిట్టలు గోలచేస్తూ గూళ్ళు చేరుకుంటున్నాయి.

ప్రియురాలు రంగి ఆచూకీ కోసం కనకయ్య మనస్సు ఆరాటపడుతోంది.

సరాసరి రాములు టీ దుకాణం చేరుకుని రెండు పరోటాలు, ఒక టీ తాగి తృప్తి పడ్డాడు. తను ఫ్యాక్టరీలో పనిచేసే రోజుల్లో రాములు హోటల్లోనే ప్లేటు భోజనం తినే అలవాటు. రంగితో కాపురం పెట్టాక ప్లేటు భోజనం మానేసి పైలా పచ్చీసుగా జీవితం గడపసాగాడు.

నాలుగువీధులు విసుగు పుట్టేవరకు తిరిగేడు. ఊరంతా మారిపోయినట్టు కన్పించింది. కరెంటు దీపం కాంతులతో భూతల స్వర్గంలా ఉన్న వీధులను చూస్తూ మురిసిపోయాడు.

ఒక కరెంటు స్థంభం క్రింద రిక్షాలాగే వాళ్ళంతా గుంపుగా కూర్చుని 'పులి - మేక' ఆట ఆడుతున్నారు. కన

కయ్య వాళ్ళదగ్గరకు వెళ్ళాడు. తానూ కాసేపు ఆట ఆడాడు.

బాగా చీకటి పడ్డది. బజారు కొట్లన్నీ మూసేశారు.

ఆట ముందునుంచి లేచి వళ్ళు విరుచుకున్నాడు. ఒక కొట్టు మెట్లమీద పడుకున్నాడు డొక్కలో కాళ్ళు ముడుచుకుని.

ప్రక్కగా పారే సైడు కాలువమురికివాసనకు దోమలు విహారం చేస్తున్నాయి.

కొంచెంసేపు కునుకు తీశాడోలేదో వీధి కుక్కలన్నీ శేరి సంగీతం ఆలపించటం మొదలుపెట్టాయి.

నిద్రాభంగం కలిగినందుకు విసుక్కున్నాడు కనకయ్య.

పడుకున్నవాడల్లా లేచి కూర్చుని బీడీ ముట్టించాడు.

వీథంతా నిర్మానుష్యంగా ఉంది.

మళ్ళీ రంగి గుర్తొచ్చింది. రంగి కోసం కలతబడ్డ కనకయ్య హృదయం ఆమె ఆచూకీకోసం ఆరాటపడసాగింది.

ఇదివరలో తనూ రంగి, కలిసి మిఠారి గూడెంలో ఉన్నట్టు జ్ఞాపకం రాగానే కూర్చున్నవాడల్లా లేచి నిల్చుని నడక సాగించాడు.

రోడ్డువెంట నడుస్తున్న కనకయ్యకు గతం కళ్ళముందు కట్టినట్టన్పించింది.

పాతికేళ్ళ ప్రాయంలో కనకయ్య ఫ్యాక్టరీలో పనికి కుదిరాడు——

సన్నని కోరమీసం. కండలు తిరిగిన శరీరం. మిసమిస లాడే వయస్సులో వున్న కనకయ్య వంటరి.

నడివయస్సులో ఉన్న కనకయ్యకోసం ఫ్యాక్టరీలో ఎందరో ఆరాటపడ్డారు.

రంగిని మొదటిసారి చూచి కోరమీసం మెలేశాడు. మొదట్లో రంగి మూతి విరిచినా, రోజులు గడుస్తున్నకొద్దీ ఒకరికొకరు దగ్గరవుతున్నారు.

రంగి, కనకయ్య కలిసి జంటగ ఫ్యాక్టరీలో పనిచేయటం చూచి తోటి పనివాళ్ళు అసూయ పడ్డారు.

రోజు రోజుకు రంగిమీద మోజు ఎక్కువవుతోంది.

ఫ్యాక్టరీలో పనిచేస్తున్న సమయంలో కనకయ్య వేలు మోటారు బెల్టు క్రిందపడి నలిగింది. రక్తం కారటం ప్రక్కనే వున్న రంగి చూచి చీరకొంగు చించి కట్టుకట్టింది. నాటు వైద్యుడి దగ్గరకు తీసుకెళ్ళి మందు వేయించి నయం చేయించింది. ఆ ఆసరా చూచుకుని ప్రతిరోజు రంగి ఇంటికి వెడుతుండేవాడు.

రంగి చిలిపిచూపులు, వెక్కిరింతలు కనకయ్య మనసును, గిలిగింతలు పెట్టేవి.

రంగి పనిలోనికి రానిరోజున మనసంతా చిరాకుగా ఉండేది. ఇంటికెళ్ళి పనిలోకి రాని కారణం అడిగి తెలుసుకుంటేనేగాని మనశ్శాంతి ఉండేదిగాదు.

కనకయ్య దృష్టిలో రంగి ఒక సినీమా తార. అంతకు మించిన రూపసి. ఆకాశంనుండి దిగివచ్చిన ఊర్వశి అనుకొనేవాడు-నిజంకూడా అంతే!

ఒకరోజు రంగి పనికి రాలేదు. కనకయ్యకూడా పని మానేసి ఇంటికెళ్ళాడు. నులకమంచంలో పడుకుంది. సన్నగ మూలుగుతోంది. కళ్ళుతెరచి కనకయ్యను చూచి చిరునవ్వు నవ్వింది. మంచందగ్గరకు వెళ్ళి నుదిటిమీద చెయ్యివేశాడు,

జ్వరంతో వళ్ళు మాడిపోతోంది. గబగబా పెద్ద డాక్టరు దగ్గరకు పరుగెత్తాడు. రంగి జ్వరం నయంచేస్తే తను కూడ బెట్టిన డబ్బంతా ఇస్తానన్నాడు.

రంగి ఆరోగ్యం కోలుకోసాగింది. కనకయ్య ఆనందానికి మేరల్లేవు...

ఇద్దరూ మనసులువిప్పి వూసులాడు కుంటున్నారు. ఎన్నో బాసలు చేసుకున్నారు, జీవితాంతం ఇద్దరు ఏకం కావాలని.

రంగి తన సొత్తేనని సంబర పడుతున్న కనకయ్య ఆమెను ఏదో బాధ పీడిస్తున్నదని పడికట్టాడు. విషయ మేమిటని అడిగితే చెప్పేదిగాదు.

రేంగు మేస్త్రీ రంగిని తన జట్టులోనుండి విడదీసి మరోచోట పనిచేయ మన్నాడు.

మేస్త్రీమీద కస్సుమన్నాడు. తగాదాకు దిగాడు - పెద్దయ్యగారే అట్లా చెయ్యమన్నారని తెల్సుకుని చప్పబడ్డాడు. చేసేదిలేక పళ్ళు కొరికాడు.

తన నుంచి దూరంచేసి రంగిని మరో పనిలో వేసినందుకు యజమానిమీద చురచురలాడాడు.

కొన్నాళ్ళయ్యాక మస్తానయ్య అసలు విషయం చెప్పాడు - ఆ మాట వినేసరికి కనకయ్య కళ్ళు చింతనిప్పులయ్యాయి. ఆకాశ మెత్తున మండిపడ్డాడు. రంగి నడిగి విషయం రూఢిచేసుకున్నాడు. తన ప్రియురాలికి జరిగే అన్యాయానికి, ప్రతిఫలంగా మేడల్లో కులికే అయ్యలకు బుద్ధి చెప్పాలనుకున్నాడు.

అమావాస్యనాటి రాత్రి, క్రితం రోజే పదునుచేసిన కత్తిని బొడ్లో పెట్టుకుని వంటరిగ బయల్దేరేడు. ప్రహారీ గోడ దూకి ఇంట్లో కెళ్ళాడు.

మెత్తని పరుపుమీద పడుకుని మత్తుగా కలలు కంటూ నిద్రపోతున్న యజమానిని చూశాడు. బొడ్లో దోపుకున్న కత్తి పైకి తీశాడు. పళ్ళు కొరుకుతూ కసితీరా పొడిచాడు. దాంతో యజమాని పెద్దగా అరిచేసరికి ఇంటిలో దీపాలన్నీ ఒక్కసారిగా వెలిగాయి. పారిపోవాలని పరుగెత్తబోయి పట్టుబడ్డాడు.

ఉరిశిక్ష అనుభవించాల్సిన కనకయ్య యజమాని బ్రతకటంతో పది సంవత్సరాలు జైలు శిక్షకు పాత్రుడయ్యాడు.

నడుస్తున్న కనకయ్య చెమట పట్టిన ముఖాన్ని తుడుచుకున్నాడు. బొడ్లో బీడికట్టతీసి మరో బీడి ముట్టించి హుషారుగా ముందుకు సాగిపోతున్నాడు. మొరుగుతూ వెంట పరుగెత్తుతున్న కుక్కలను అదిలిస్తూ కూనిరాగాలు తీసుకుంటూ నడుస్తున్నాడు.

గూడెం మరో అరఫర్లాంగు దూరముంది. కనకయ్యలో ఆనందం పురకలేసింది.

గూడెం మలుపులో సారాకొట్టు తెరిచేవుంది. తడికల్లోంచి లోపల గుడ్డిదీపం వెలగటం చూశాడు.

గూడెం అంతా తిరిగినా రంగి ఇల్లు ఆనవాలు పట్టలేకపోయాడు. వెనక్కి సారాకొట్టుదాకా వచ్చాడు. ఇద్దారుగురు మంచి నిషాలో వున్నారు.

కిష్టిగాడు ఓ డ్రాం గ్లాసులో పోసుకుని కనకయ్యకేసి ఎగాదిగా చూశాడు.

కొద్దిక్షణాలు ఒకరినొకరు చూచుకుని, పాతస్నేహాన్ని గుర్తుకొచ్చేక ఒకరి బాహువుల్లో మరొకరు ఇమిడిపోయారు.

కనకయ్యనుగూడా ఓ డ్రాం వేసుకోమని కిష్టిగాడు బలవంతం చేశాడు. తర్వాత విషయమేమిటని అడిగాడు.

రంగి ఇల్లు గుర్తు చెపుతూ "పైలాపచ్చీసుగా వుంది రోయ్... నిన్ను గుర్తుపడ్తదో లేదో" అన్నాడు.

ఆ మాట లేమీ కనకయ్య చెవికెక్కలేదు. ఇల్లు ఆచూకీ తెలిసిందనే సంతోషంతో వీధికేసి నడిచాడు.

ఆరిపోయిన బీడి విసిరేసి సరికొత్త బీడి ముట్టించాడు.

గుడిశ ముందుకొచ్చి నిల్చొని కిష్టిగాడు చెప్పిన గుర్తులు మరోమారు పోల్చి చూచుకొని, తడిక తలుపు తియ్యబోయిన కనకయ్య ఒక్క క్షణంపాటు నిల్చుండి పోయాడు. లోపల నవ్వులు విన్పించాయి. మత్తయిన మల్లె పూలవాసన రివ్వున గుబాళించి కొట్టింది. కనకయ్య ముఖం మరుక్షణంలోనే ముకుళించుకు పోయింది.

తడిక తలుపు సందుల్లోంచి లోపలికి తొంగిచూశాడు. నిలువునా నీరైనాడు.

ఒకనాడు రంగి అమాయకపుదని, చెయ్యరాని పని చేసి తాను పది సంవత్సరాలు కఠినశిక్ష అనుభవించాడు! కానీ ఇప్పుడు...రంగి రంకుతనానికి హృదయం క్షోభించింది. ఎన్నో కలలుకంటూ పాత ప్రేమను పునర్నిర్మించుకోవాలని ఆశపడుతూ వచ్చిన కనకయ్యకు రంగి పరిస్థితి చూచేసరికి

ళ్ళంతా తేళ్ళు జెర్రులు ప్రాకినట్టయింది. ఆవేశం హృద
యంలో బ్రద్దలయింది.

ఎడంకాలితో తడిక తలుపును బలంగా ఒక్క తన్ను
తన్నేడు.

నీరసించిన కనకయ్యలో వెయ్యి యేనుగుల బలం
వచ్చినట్టనిపించింది.

రంగీ, సహచరుడు లేచి నిల్చున్నారు.

వికృత రూపం దాల్చిన కనకయ్య చూరులో వున్న
ొడవలి అందుకుని, రంగి తలమీద బలంగా కొట్టాడు.

స్పృహతప్పి నేలమీద పడ్డది రంగి. చెమట పట్టిన
ముఖాన్ని తుడుచుకుని తూలుతూ గుడిశబైట కొచ్చాడు.
ున పరిస్థితేమిటో అర్థంగాలేదు. భయంతో వణకనారంభిం
ాడు.

ఇంతలో నలుగురూ చుట్టూ ముట్టారు. పరుగెత్తలేక
ట్టుబట్టాడు.

అదే రాత్రి మళ్ళీ కనకయ్యకు యథాస్థానం తప్పింది
...

—౦ స మా ప్తం ౦—

St. JOSEPH'S JUNIOR
Book No. 751
LIBRARY